# రాజీ మార్గమే రాజమార్గం

- సివిల్ కేసులో రాజీ కుదిరిన ఇరు వర్గాలు..
- ఇరు వర్గాలను అభినందించిన సివిల్ జడ్జీ నాగుల శిల్ప..
- న్యాయవాదులు ఆనంద్ గౌడ్, వెంకట్‌రాములు సమక్షంలో రాజీ..

**పరిగి అక్టోబర్ 17 (ఆంధ్ర ప్రభ):** రాజీ మార్గమే రాజమార్గమని పరిగి కోర్టు సివిల్ జడ్జీ నాగుల శిల్ప అన్నారు. గత లోక్ ఆదాలత్ లో ఒ సివిల్ కేసులో ఇరు వర్గాలు రాజీ అయ్యారు. దింతో శుక్రవారం జడ్జీ రాజీ ప్రతిని అందజేశారు. న్యాయవాదులు ఆనంద్ గౌడ్, వెంకట్ రాముల ల సమక్షంలో చౌడాపూర్ మండలం అగ్రహారం గ్రామానికి చెందిన సివిల్ కేసు గత ఎనమిది సంవత్సరాలుగా కోర్టు కేసు నడుస్తుంది. దింతో ఇద్దరు న్యాయవాదుల సమక్షంలో ఆరు వర్గాలు రాజీ అయ్యారు. దింతో రాజీ అయిన ఇరు వర్గాల వారిని జడ్జీ



సివిల్ కేసులో రాజీ పత్రం అందజేస్తున్న జడ్జీ నాగుల శిల్ప

అభినందించడంతో పాటు వారికి స్వీట్లు తినిపించారు. ఇందుకు సహకరించిన న్యాయవాదులను కూడ జడ్జీ అభినందించారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ కక్షిదారులు కోర్టు చుట్టు తిరుగుతూ తన విలువైన సమయాన్ని వృదా చేసుకోకుండా రాజీ కుదుర్చుకోవాలని సూచించారు. లోక్ ఆదాలత్ లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాజీకుదుర్చడంతో న్యాయవాదులు, పోలీసులు కూడ బాగస్వాములు కావాలని సూచించారు. రాజీ కోసం వచ్చిన వారికి న్యాయవాదులు, పోలీసులు కూడా సహకరించాలని సూచించారు..

# జస్టిస్ బీఆర్ గవాయిపై దాడికి నిరసన

- ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు
- యాచారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రం అందజేత
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్
- వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్

**యాచారం, అక్టోబర్ 17 (ఆంధ్ర ప్రభ) :** పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డిఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ యాచారం తాసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేశారు. శుక్రవారం సందర్భంగా.. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలి మహేష్, విహెచ్పిఎస్ మండల అధ్యక్షుడు దేరంగుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రధాన న్యాయమూర్తి పై దాడి చేసిన దుండగులను వెంటనే శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో న్యాయమూర్తులకే రక్షణ



తహసీల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేష్, వీహెచ్‌పీఎస్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ తదితరులు

లేకుండా పోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు యాచారం జంగయ్య, ఉపాధ్యక్షుడు కొమ్ము రాములు, బోడ కృష్ణ కందికంటి జగన్, కందుకూరి కొండల్, మస్కు యాదగిరి, మూలి వెంకటేష్, మస్కు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్య ప్రయత్నాన్ని అడ్డుకున్న పోలీసులు

- బాధితుడికి కౌన్సెలింగ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** ఆర్థిక సమస్యలతో తీవ్ర నిరాశకు లోనై ఆత్మహత్య ప్రయత్నం చేయబోతున్న వ్యక్తిని పోలీసులు సమయానికి స్పందించి రక్షించారు. ఈ సంఘటన మేడ్చల్ జిల్లా పోచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని యంనంపేట్ లో చోటు చేసుకుంది. సిఐ రాజు వర్మ తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1:59 గంటలకు, మమత అనే మహిళ డయల్ 100కు కాల్ చేసి తన భర్త ఆర్థిక సమస్యల కారణంగా యంనంపేట్ గ్రామం సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద ఆత్మహత్య చేసుకోబోతున్నట్లు ఫోన్ చేసి చెప్పాడని తెలియజేసింది. సమాచారం అందిన వెంటనే పెట్రోల్ మొబైల్ సిబ్బందితో పాటు ఎస్ఐపి జి.విజయభాస్కర్‌రెడ్డి అప్రమత్తమై సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైల్వే ట్రాక్ పరిసర ప్రాంతంలో గాలింపు చర్యలు చేపట్టగా, ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నిస్తున్న మమత భర్తను పోలీసులు గుర్తించారు. వెంటనే పెట్రోల్ మొబైల్ సిబ్బంది, ఎస్ఐపి విజయభాస్కర్‌రెడ్డి అతని వద్దకు వెళ్లి, ధైర్యం చెప్పి ఆత్మహత్య ప్రయత్నాన్ని సమర్థవంతంగా అడ్డుకున్నారు. విచారణలో ఆ వ్యక్తి తన పేరు శ్రీ రవుల రమేష్ (41 సం.), తండ్రి వెంకటయ్య, ఆటో డ్రైవర్, నివాసం బాలాజీనగర్, దమ్మాయిగూడ, జవహర్ నగర్ గా వెల్లడించాడు. ఆర్థిక సమస్యల కారణంగానే తాను ఈ తీవ్ర నిర్ణయం తీసుకోవాలనుకున్నట్లు రమేష్ పోలీసులకు తెలిపాడు. పోలీసులు రమేష్‌కి జీవితం విలువ గురించి, సమస్యలను అధిగమించే మార్గాల



బాధితుడికి కౌన్సెలింగ్ ఇస్తున్న పోలీసులు

గురించి కౌన్సెలింగ్ ఇచ్చారు. రమేష్ ని కౌన్సిలింగ్ తర్వాత పోలీసులు తన కుటుంబ సభ్యులకు అప్పగించారు. జీవితం అపురూపం తాత్కాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం ఆత్మహత్య కాదు. ప్రతి కష్టం వెనుక ఓ కొత్త అవకాశం ఉంటుంది అని పోచారం సిఐ రాజు వర్మ తెలిపారు.

# బీసీ బంద్‌కు అందరూ సహకరించాలి

**కోడంగల్, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) :** తెలంగాణ రాష్ట్రంలో మరో బీసీ ఉద్యమానికి ప్రజలు సిద్ధం కావాల్సిన సమయం ఆసన్నమైందని మాజీ ఎంపీపీ పటేల్ విజయ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు నిర్వహించే బీసీబంద్ ను అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, కుల సంఘాల నాయకులు, మేధావులు, విద్యార్థి సంఘాల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాలుకా బీసీ సంఘం అధ్యక్షులు



మన్నె బస్వరాజ్ యాదవ్, సీనియర్ న్యాయవాది బీసీ సంఘం వికారాబాద్ జిల్లా నాయకుడు బోయిని వెంకటయ్య ముదిరాజ్, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్, తాలుకా బీసీ సంఘం కార్యదర్శి అరిగే ఓం ప్రకాష్, మాజీ సర్పంచ్ భగవంతు ముదిరాజ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు

**మహేశ్వరం, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** అక్టోబర్ 18 రాష్ట్రవ్యాప్తంగా బందుకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవా సమితి సంపూర్ణ మద్దతును ఇస్తుందని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సేవ సమితి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కొండపల్లి రాములు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు పోరాటం చేస్తామన్నారు. బంద్ లో బహుజన కులాలు, బిసి ప్రజలందరూ పాల్గొని బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# చదువుతోపాటు ఆట పాటలు ముఖ్యమే

- ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కిచెన్న గారి లక్ష్మారెడ్డి




విద్యార్థులతో మాట్లాడుతున్న కిచెన్న గారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ):** విద్యార్థులకు విద్యతోపాటు క్రీడాల్లో రాణించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి సూచించారు. మహేశ్వరం మండల పరిధిలోని కే.సి తండా గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం అయిన విద్యార్థులతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారా అదేవిధంగా నెలవారి బోధన అంశాల సరిగ్గా పాటిస్తున్నరా అని అడిగి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు, పాఠశాల భవనాల మరమ్మతుల గురించి అధికారులతో ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డీసీసీ అధ్యక్ష పదవికి ఆయిల్ల దరఖాస్తు



అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకుంటున్న శ్రీనివాస్‌గౌడ్

**ఆమనగల్లు, అక్టోబర్ 17 (ఆంధ్రప్రభ) :** డిసిసి అధ్యక్ష పదవికి కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన టిపిసిసి సభ్యుడు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో ఏఐసీసీ పరిశీలకుడు, ఎంపీ రాబర్ట్ బ్రూస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టు యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డికి శ్రీనివాస్ గౌడ్ దరఖాస్తును అందజేశారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నామని, ఎంపీటీసీ, పిఏసిఎస్ చైర్మన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా, టిపిసిసి సభ్యులుగా సేవలందిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. నిబద్ధతతో పార్టీకి విద్యార్థి దశ నుంచి పనిచేస్తున్న తనకు డిసిసి అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలని అభ్యర్థించారు. పార్టీ నిర్ణయం మేరకు తాను నడుచుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి సూదినీ రామ్‌రెడ్డి, మార్కెట్ చైర్పర్సన్ యాట గీతా నరసింహ, మాజీ మార్కెట్ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ,మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు జగన్, డొకోరి ప్రభాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు మానయ్య, రాములు కేశవులు, వసుపుల శ్రీశైలం, అలీమ్, ఫరీద్, శ్రీకాంత్, మహేష్ తదితరులు ఉన్నారు.


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

సమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 29-10-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513820 | కలకోట మాధవ్ |
| 2 | జూబ్లీహిల్స్ | 103942517367 | తూర్పాటి ఎ కుమార్ |
| 3 | జూబ్లీహిల్స్ | 103942518166 | బద్దుల ఎస్.జ్యోతి |
| 4 | జూబ్లీహిల్స్ | 103942518329 | ఇ.రంగనాథన్ |
| 5 | జూబ్లీహిల్స్ | 103942518402 | మాందాపురం ఎస్ జ్యోతి ఆర్ ఆదిత్యా చారి |

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్